పాఠం

# 26. తాళం చెవి

ఒంటె ఒకరోజు
పొరుగూరుకు
ప్రయాణమైంది.
దారిలో దానికి ఒక
తాళంచెవి దొరికింది.





ఒంటె కోతిని,
“ఈ తాళంచెవి
నీదా?” అని
అడిగింది.

© SCERT not to be republished

కోతి కాదంది.
కుందేలును, “ఇది
నీదా?” అని అడిగింది.
కుందేలు కాదంది.





ఎలుగుబంటిని "ఇది
నీదా?" అని అడిగింది.
ఎలుగుబంటి కాదంది.



సింహాన్ని "ఇది
నీదా?" అని
అడిగింది.
సింహం సంతోషంతో



"ఈ తాళంచెవి నాదే!
ఇదుగో ఈ ఉంగరం
కానుకగా తీసుకో" అంది.

© SCERT not to be republished



## వినండి - మాట్లాడండి



(అ) పాఠంలో బొమ్మలు చూడండి. ఏం జరిగిందో చెప్పండి.

(ఆ) కథను సొంత మాటల్లో చెప్పండి.

(ఇ) ఒంటె ఎవరెవరితో మాట్లాడింది? ఎందుకు?

(ఈ) ఇంటికి తాళం వేయకుంటే ఏమౌతుంది?

(ఉ) వేటికి తాళం వేయాలి?



## చదవండి

(అ) కింది బొమ్మలను చూడండి. పదాలను చదవండి. అక్షరాలను చదవండి. ఈ అక్షరాలను వర్ణమాల, గుణింతాల చార్టుల్లో గుర్తించండి.




(ఆ) ణ, ళ, హ, క్ష అక్షరాలకు గుణింతాలు రాయండి. చదవండి.

| ✓ | ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ణ | | | | | | | | | | | | |
| ళ | | | | | | | | | | | | |
| హ | | | | | | | | | | | | |

(ఇ) కింది పదాలు చదవండి. గడిలో ఉన్న అక్షరాన్ని పదాలలో గుర్తించి సున్నా చుట్టండి.

అరుణ, జమున, కంకణం, కరుణ, నందనం, వాణి, వాలం — ణ

కళ, కల, సరళ, శరం, మేళం, శనగ, తాళం — ళ

వనం, హంస, హలం, వరద, ఊహ, పాయసం, హరిత — హ

(ఈ) కింది పదాలను చదవండి. వీటిలో నీకు తెలిసిన పదాలతో వాక్యాలు చెప్పండి.

| | | |
|---|---|---|
| వీణ | మేళం | హంస |
| నారాయణ | కళావతి | హరిత |
| బాణం | తాళి | హారిక |
| వాణి | తాళం | రాహులు |
| వేణు | వేళాకోళం | హైదరాబాదు |

(ఉ) కింది కథను చదవండి. సొంతమాటల్లో చెప్పండి.



వేటగాడు జింకను చూశాడు. గురిచూసి బాణం వేశాడు.

జింక పారిపోయింది. అది సింహం గుహలోకి దూరింది.

కాపాడమని కోరింది. సింహం, సరే అంది.

గుహకు తాళం వేసింది. జింకను కాపాడింది.



## రాయండి

(అ) కింది వాక్యాలు చదవండి. చూసి అందంగా రాయండి.

వాణి వీణ వాయించింది.

..........................................................................................

..........................................................................................

హంస ఆకాశంలో విహరించింది.

..........................................................................................

..........................................................................................

హైదరాబాద్ మన రాజధాని

..........................................................................................

..........................................................................................

(ఆ) కింది బొమ్మ గీయండి. పేరు రాయండి. దానిని గురించి రెండు, మూడు వాక్యాలు రాయండి.



..........................................................................

..........................................................................

..........................................................................

© SCERT
to be republished

(ఇ) కింది బొమ్మ గీయండి. పేరు రాయండి. దానిని గురించి రెండు, మూడు వాక్యాలు రాయండి.



..........................................................................................

..........................................................................................

..........................................................................................

(ఈ) కింది బొమ్మను చూడండి. కథను ఊహించి చెప్పండి.



© SCERT not to be republished